

# కబీర్ జ్ఞానదీపికలు

## - గాయత్రి

తొలి పలుకు

భారతీయ తాత్త్విక చరిత్రలో, ఆసక్తికలిగించే వ్యక్తిత్త్వాలలో, కబీరు ఒకరు. శరీరాడంబరాలను తృణీకరించినప్పటికీ, ఆయన సన్యాసి కాదు, గృహస్థుడే. గృహస్థ జీవన ప్రాశస్త్యాన్ని, అది ప్రేమ, ముక్తికి అందిచే అవకాశాలనీ, పరమోత్కృష్టమైన సత్యాన్ని పొందాలనే మానవ తృష్ణ తీరే రంగస్థలంగా తన గీతాలలో అభివర్ణించాడు. తన జీవితపు తొలినాళ్ళలోనే హిందూ సాధువైన రామనందులకు శిష్యుడైనారు. ఆధ్యాత్మిక సాధనలో అత్యున్నత శిఖరాలు అధిష్ఠించి, ఆ సాధనా క్రమంలో తను పొందిన అనుభూతులను తన మాతృ భాష హిందీలో గీతాగానాలాలపించేవారు. అలా పాడుకొన్న ఎన్నో గీతాలను భారతీయ ఆధ్యాత్మికలోకం ప్రోది చేసుకొని హృదయాలలో దాచుకొన్నది. అటువంటి గీతాలలో ఒక 100 గీతాలను విశ్వకవీంద్రులైన రవీంద్రనాథ్ ఠాగూర్ వారు ఎన్నుకొని, ఆంగ్ల భాషలోని అనువాదం చేశారు. రవీంద్రులపై ఈ గీతాల ప్రభావమెంతగా ఉన్నదో ఈ అనువాదాన్ని చదివితే అర్థమౌతుంది. ఆయన గీతాంజలి గీతాలకు ఒక విధంగా కబీరు తత్త్వచింతనే ప్రేరణయేమో అనిపిస్తుంది. ఈ ఆంగ్ల అనువాదాన్ని ఆధారం చేసుకొని, ప్రస్తుత అనువాదం తెనుగులో చేయబడ్డది.

కబీరు గీతాలు భక్తి భావకుసుమాలే కాదు, అధ్యాత్మిక భావనా శక్తి తరంగాలు కూడా. సర్వవ్యాపకుడైన పరమాత్మకు పరిమిత దృక్పథంతో అవధులనేర్పరచడం అంగీకారం కాదాయనకు. పరిమితుడైన మానవుడు అపరిమితుడైన పరమాత్మను దర్శించే క్రమంలో ఏర్పడే అవరోధాలను ఎలా అధిగమించాలో ప్రకటించారు. అనేక యోగ సాధనా రహస్యాలనుకూడా సరళీకరించి గీతాలుగా మలచాడు. భగవదారాధనంలో తాను ప్రేయసిగా, సతిగా, దాసునిగా, ఫకీరుగా, పశువుగా, పక్షిగా, నదిగా అనేక రూపాలుగా మారిపోయి, పరంధాముణ్ణి ప్రియునిగా, ప్రభువుగా సేవిస్తారు. తను మాత్రమే తరించాలనికాదు, తన అనుభవాలను తోటి మానవులతో పంచుకొంటూ, ఉత్తేజపరుస్తూ గీతా ప్రస్థానం చేశారు. ఎంత చిన్ని చిన్ని సున్నితమైన భావనలో, ఎంత మధురమైన అనుభూతులో ఆయన పాటల పూదోటలో పరిమళించాయి. పరమాత్మపై ఊహాగానాలు అవసరంలేదు, ప్రయత్నిస్తే సత్యానుభూతి అంతరంగంలోనే సాధ్యమౌతుందంటారు. సాధనామార్గంలో గురువు పాత్రపై అపారమైన నమ్మకముందాయనకు. సద్గురువుల ఉపేక్షను సహింపడాయన. తన గురువులైన రామానందులపై ఎన్ని మార్లో కృతజ్ఞతాపూర్వక భక్తిని చాటుకొన్నారు.

సద్గురువులు శ్రీ శృంగేరి శ్రీ శారదాపీఠాధిపతులైన శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహాస్వామి వారి పాదపద్మాలు సేవించుకొన్న తరువాత ప్రచోదనమొందిన మనస్సుతో గురు అనుగ్రహానుపాత్రంగా చేసిన తొలి కవితానువాద సంకల్పమిది. గురుదైవానికి కృతిపురస్కరంగా నమస్సుమాంజలులర్పిస్తున్నా. పడుతూ, లేస్తూన్న తరంగాల్లాంటి జీవితంలో ఇది ఒక ఆధారం. ఇది మరిన్ని ఆరాధనా కుసుమాలను వికసింపచేస్తే, జీవితం ధన్యమైనట్లే.

నను గన్నతల్లి, నా అభ్యుదయమే తన జీవిత సర్వస్వంగా అనుదినం ఆకాంక్షించే, మా యమ్మ సీతామహాలక్ష్మికి ఈ కవనం అంకితం చేస్తున్నా.

ఈ అనువాదాన్ని తమ "కౌముది" ప్రముఖ అంతర్జాల తెలుసు మాసపత్రికలో ధారావాహికంగా ప్రచురించేందుకు అంగీకరించిన మిత్రులు శ్రీ కిరణ్ ప్రభ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలావిష్కరిస్తూ,

'గాయత్రి'

(గత సంచిక నుంచి కొనసాగింపు)

## XLI

I. 76. *santo, sahaj samâdh bhalî*

O SADHU! the simple union is the best. Since the day when I met with my {p. 89} Lord, there has been no end to the sport of our love.

I shut not my eyes, I close not my ears, I do not mortify my body;
I see with eyes open and smile, and behold His beauty everywhere:
I utter His Name, and whatever I see, it reminds me of Him; whatever I do., it becomes His worship.
The rising and the setting are one to me; all contradictions are solved.
Wherever I go, I move round Him,
All I achieve is His service:
When I lie down, I lie prostrate at His feet.

He is the only adorable one to me: I have none other.
My tongue has left off impure words, it sings His glory day and night:
Whether I rise or sit down, I can never forget Him; for the rhythm of His music beats in my ears. {p. 90}
Kabîr says: "My heart is frenzied, and I disclose in my soul what is hidden. I am immersed in that one great bliss which transcends all pleasure and pain."

ఓ సాధూ, సామాన్య సంగమమే అత్యుత్తమం
నా ప్రభువును కలిసిన నాటి నుండీ
మా ప్రేమ లీలలకు అంతమేలేదు
నా కనులూ చెవులూ మూయను
తనువునూ శుష్కింపను
కనులు తెరచి నవ్వుతూ
అతని సౌందర్యాన్నంతటా ఆస్వాదిస్తా
అతని నామాన్ని ఉచ్చరిస్తా
ఏది చూసినా అతణ్ణే తలపిస్తోంది
నాకార్యమంతా అతని ఆరాధనగా పరిణమిస్తోంది
ఉదయాస్తమయాలు ఒక్కటే నాకు
అన్ని అసమంజసాలు పరిష్కారమైనాయి
నేనెటు వెళ్ళినా
అతనికి ప్రదక్షిణంగానే

నేను సాధించినదంతా
అతని సేవా మాత్రమే
నేను నేలపై పడుకోనున్నా
అది అతని పాదాలకు సాష్టాంగ ప్రణామమే
ఆరాధనీయుడతడొక్కడే నాకు
వేరెవ్వరూ లేరు
వృథా వాక్కులు వదిలేసింది నాలుక
అతని కీర్తనలే ఆలపిస్తుంది పగలూ రేయీ
కూర్చున్నా, నిలుచున్నా అతని మరపే లేదు
అతని గానలయ నా చెవిలో మ్రోగుతోంది
కబీరు అంటాడు
"నా హృదయం వెర్రెక్కి పోతోంది
నిగూఢాన్ని ఆత్మకెరుకపరిచా
సుఖఃదుఃఖాలకతీతమైన జ్ఞానాంబుధిలో మునిగిపోయా"

XLII

I. 79. *tîrath men to sab pânî hai*

THERE is nothing but water at the holy bathing places; and I know that they are useless, for I have bathed in them.

The images are all lifeless, they cannot speak; I know, for I have cried aloud to them.

The Purana and the Koran are mere words; lifting up the curtain, I have seen.

Kabîr gives utterance to the words of experience; and he knows very well that all other things are untrue.

తీర్థాలలో జలం తప్ప ఇంకేమీ లేదు
అవి నిరుపయోగం, నే స్నాన మాచరించా
జీవం లేని బొమ్మలు మాటాడలేవు
నాకు తెలుసు, ఎలుగెత్తి రోదించా
పురాణం, ఖొరానూ మాటల పొందికలే
తెరతొలగించి నే దర్శించా
అనుభవ వాక్యాలు ఉచ్చరిస్తున్నాడు కబీరు
మిగిలినదంతా అసత్యమేనని తెలుసతనికి

**XLIII**

I. 82. *pânî vic mîn piyâsî*

I LAUGH when I hear that the fish in the water is thirsty:

You do not see that the Real is in your home, and you wander from forest to forest listlessly!

Here is the truth! Go where you will, to Benares or to Mathura; if you do not find your soul, the world is unreal to you.

నీటిలోని చేపకు దాహమంటే నవ్వొస్తుంది
సత్యం నీ చెంతనున్నదని చూడక
అడవి నుండి అడవికి తిరుగాడుతావు
సత్యం ఇక్కడే,
కాశీ కానీ మథుర కానీ, నీ వెక్కడికి వెళ్ళినా
ఆత్మను పొందకపోతే, ప్రపంచం అవాస్తవం నీకు

## XLIV

I. 93. *gagan math gaib nisân gade*

THE Hidden Banner is planted in the temple of the sky; there the blue canopy decked with the moon and set with bright jewels is spread.

There the light of the sun and the moon is shining: still your mind to silence before that splendour. {p. 92}

Kabîr says: "He who has drunk of this nectar, wanders like one who is mad."

గగనాన దేవాలయంలో అదృశ్య పతాకపు ఆవిష్కారం
తారా రత్నాల జిలుగుతో చందమామ పొదిగిన నీలి పందిరి
రవిచంద్ర ప్రకాశపు తేజం ఎదుట నీ మానసం మూగబోయింది
కబీరు అంటాడు
ఈ మధువు గ్రోలినవాడు, పిచ్చవానిలా తిరుగాడు తాడు

## XLV

I. 97. *sâdho, ko hai kânh se âyo*

WHO are you, and whence do you come?

Where dwells that Supreme Spirit, and how does He have His sport with all created things?

The fire is in the wood; but who awakens it suddenly? Then it turns to ashes, and where goes the force of the fire?

The true guru teaches that He has neither limit nor infinitude.

Kabîr says: "Brahma suits His language to the understanding of His hearer."

నీ వెవరు? ఎక్కడినుండి రాక?
ఎక్కడ పరమాత్మ నివాసం?
సృష్టి విలాసమెలా?
కట్టెలో నిప్పు అకస్మాత్తుగా చెలరేగడమెలా?
బూడిదగా మిగిలిన అగ్నిచేతన మేమైంది?
సద్గురువు బోధ
ఆతడు పరిమితమూ అపరిమితమూ కాదంటూ
కబీరు అంటాడు
"శ్రోతకు అర్థమయ్యే భాషలో బ్రహ్మ బోధ"

## XLVI

I. 98. *sâdho, sahajai kâyâ s'odho*

O SADHU! purify your body in the simple way.

As the seed is within the banyan tree, and within the seed are the flowers, the fruits, and the shade:

So the germ is within the body, and within that germ is the body again.

The fire, the air, the water, the earth, and the aether; you cannot have these outside of Him.

O, Kazi, O Pundit, consider it well: what is there that is not in the soul?

The water-filled pitcher is placed upon water, it has water within and without.

It should not be given a name, lest it call forth the error of dualism.

Kabîr says: "Listen to the Word, the Truth, which is your essence. He {p. 94} speaks the Word to Himself; and He Himself is the Creator."

ఓ సాధూ, శరీరాన్ని పవిత్రంచేసుకో
మర్రిచెట్టులో విత్తనం
విత్తనంలోనే పూలూ, పండ్లూ, నీడా
అలాగే, తనువులోనే అంకురం
అంకురంలోనే మళ్ళీ తనువు
పృథివ్యాపస్తేజాకాశాలు
ఆతనికి బాహ్యంకాదు
ఓ ఖాజీ! ఓ పండితుడా!
ఆత్మలో లేనిదేముంది
నీరు నిండిన కడవ నీటిలో ఉంటే
అంతరానా, బాహ్యానా నీరే
దానికో పేరివ్వకు
అది రెండనే తప్పిదానికి దారితీస్తుంది
కబీరు అంటాడు
"సత్యవాక్కు విను, అదే నీ సారం
అతడు అతనితో పలుకుతాడు
అతడికి అతనే సృష్టికర్త"

(కొనసాగింపు వచ్చే సంచికలో)

COMMENTS